
https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

పేజీలు : 7

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం



సోమవారం / అక్టోబర్ 10 / 2022

https://vijayamdaily.com





## నిరుపయోగంగా..
# ప్రభుత్వ భవనాలు

- లక్షలాది రూపాయలు వృధా వృధా
- రాజుల సొమ్ము రాళ్ళ పాలు
- ప్రభుత్వ సొమ్ము వృధా పాలు

**ఏన్కూర్ అక్టోబర్ 9 (విజయం న్యూస్):** అన్న చందంగామారాయి ఈ ప్రభుత్వ భవనాలు, లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన పలు ప్రభుత్వ భవనాలు అనాతి కాలం లోనే వదిలివేయటంతో అవి నిరుపయోగంగా మారి శిథిలా వస్థకు చేరాయి.ప్రస్తుతం అది పాములకు నిలయంగా మారాయి.ముళ్ల చెట్లు, పొదలు, పిచ్చిమొక్కలతో అధ్వాన





స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఏన్కూరులో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో సుమారు 27 లక్షల రూపాయల వ్యయంతో క్లస్టర్ స్థాయి జీవనోపాధుల వనరుల కేంద్రం భవనాన్ని 13 ఏళ్ల క్రితం నిర్మించారు.ఇక్కడ జిల్లాస్థాయి సమావేశాలను నిర్వహించే వారు. అధికారులు, సిబ్బందితో ఈ కార్యాలయం కళకళలాడుతూ

- మిగతా 2లో

## నేటి నుంచి భారత్ జోడో
# గ్రామ యాత్ర

- రాహుల్ గాంధీ యాత్ర లక్ష్యాలను ప్రజలకు చేరవేయడమే లక్ష్యం
- జిల్లా వ్యాప్తంగా 150 రోజులు పాటు కొనసాగింపు
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్



**(ఖమ్మం-విజయం న్యూస్):** ఈ నెల 10 నుంచి ఖమ్మం నియోజకవర్గ వ్యాప్తంగా ఖమ్మం జిల్లాలో భారత్ జోడో గ్రామ యాత్ర నిర్వహించనున్నట్టు నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏఐసీసీ, టీపీసిసి ఇచ్చిన పిలుపు మేరకు ఖమ్మం నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర చేయనున్నట్టు తెలిపారు. ఎనిమిది ఏండ్ల కాలంలో ఇటు రాష్ట్రంలో టీ ఆర్ఎస్ అటు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజలను గాలికి వదిలేశాయని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని వదిలేసి కాసులకు కక్కుర్తిపడుతూ ప్రజలను గోస పెడుతున్నారని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు,రైతాంగానికి సరైన బరోసా లేదు ఇవన్ని పట్టించుకోకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోసుకో దాచుకో అన్న చందాన పని చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజా సమస్యలు వినేందుకు, కుల మతాల పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ పాలిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ భారత్ జోడయాత్ర పేరుతో కన్యాకుమారి నుంచి కాశీ వరకూ 3570 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ పాదయాత్రలో ప్రతి పౌరుదుని కలుస్తూ, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ప్రతి పౌరుడుతో మమేకమవుతూ రాహుల్

- మిగతా 2లో



# ఆందోళనను విరమించండి

- సమస్యలకు సానుకూల పరిష్కారం.
- సిపిఐ నాయకులకు ఎమ్మెల్యే కందాళ విజ్ఞప్తి

**(కూసుమంచి -విజయం న్యూస్):** ఖమ్మం రూరల్ సిఐని బదిలీ చేయాలని సిపిఐ సోమవారం తలపెట్టిన ఆందోళనను విరమించాలని పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి సిపిఐ నాయకులకు విజ్ఞప్తి చేశారు. సిపిఐ ప్రతిపాదించిన పలు సమస్యలకు సానుకూల పరిష్కారం త్వరలోనే చూపుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ సిఐ సిపిఐ నాయకుల పట్ల, పార్టీ పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని సిపిఐ నాయకులు తన దృష్టికి తీసుకు వచ్చారని ఆయన తెలిపారు. అందుకు సంబంధించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడుతూ, తెలంగాణ రాష్ట్రం పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రమాదకరంగా పరిణమించిన బిజెపి పార్టీని నిలువరించేందుకు సిపిఐతో కలిసి

- మిగతా 2లో



## గొర్రెల మార్కెట్ కోసం
# 25లక్షలు మంజూరు చేస్తా....

- యాదవులు అన్నిరంగాల్లో రాణించాలి..
- గొర్రెల ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ దూది మెట్లబాలరాజు యాదవ్
- సబ్సిడీ రుణాలు వినియోగించుకోండి: డిసిసిబి చైర్మన్ కూరాకుల
- కూసుమంచిలో కదం తొక్కిన యాదవులు
- రాజకీయాలకు అతీతంగా ఐక్యం తవుదాం..
- మండల సదస్సు లో తీర్మానం
- 54మందితో గొర్రెల పెంపకం దారుల సంఘం డోల్ దెబ్బ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక.
- అధ్యక్షుడుగా ఎర్రబోయిన వీరభద్రం యాదవ్..

**(కూసుమంచి-విజయం న్యూస్):** ఖమ్మం జిల్లా సమీక్రుత గొర్రెల మార్కెట్ నిర్మాణం కోసం 25లక్షల రూపాయలు మంజూరు చేస్తానని, రెండో విడత గొర్రెల పంపిణీ లో దళారీలు లేకుండా మంచి మేలు జాతి గొర్రెలు అందించేందుకు చర్యలు తీసుకుంటా మని గొర్రెల ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ దూది మెట్ల బాలరాజు యాదవ్ పేర్కొన్నారు.35శాతం సబ్సిడీ తో 74రకాల ఉత్పాదక రుణాలు డిసిసిబి టేకఫ్ చేస్తుందని అర్హత వున్న యాదవులు అందరూ దీనిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి కావాలని డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ పేర్కొన్నారు. ఈరోజు కూసుమంచిలో గొర్రెల పెంపకం దారుల సంఘం డోల్ దెబ్బ

- మిగతా 2లో



# బీజేపీకి తగిన గుణపాఠం చెబుదాం

- మంత్రి చొరవతో గ్రామస్థుల సౌకర్యార్థం
- హైదరాబాద్‌కు ఆర్టీసి బస్సు సేవలు
- మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- ఫ్లోరోసిస్ చీడను తరిమికొట్టింది కేసిఆర్
- ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న కోవర్ట్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 9(విజయం న్యూస్):** మునుగోడు ఉప ఎన్నికలో బీజేపీని ఓడించి తగిన బుద్ధి చెబుదామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం అధినేత,

- మిగతా 3లో

# వీడిన మర్డర్ మిస్టరీ...

- భర్తను హత్య చేసిన భార్య, అత్త
- హత్య చేసి సాగర్ కాలువలో పడేసిన దుండగులు
- అత్త అక్రమసంబంధాన్ని మందలించినందుకు హత్య
- చున్నితో కాళ్ళు ,చేతులు కట్టి సాగర్ కెనాల్ కాల్వలో పడేసి హత్య చేసిన భార్య సల్మా.
- మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో అన్ని కోణాల్లో విచారణ...
- దర్యాప్తులో నిందుతులను పసిగట్టి పట్టుకున్న పోలీసులు
- ఐదుగురు నిందుతులను రిమాండ్ కు తరలించిన ఖమ్మం అర్బన్ పోలీసులు...
- కేసు వివరాలను వెల్లడించిన ఖమ్మం టౌన్ ఏసీపీ అంజనేయులు...

**(ఖమ్మం-విజయం న్యూస్):** మానవత్వం మంటగలుస్తున్న వేళ ఇది.. కట్టుకున్నోళ్ళను కడతెర్చిన విషాద సంఘటన.. అక్రమ సంబంధానికి అడ్డుతొలగించుకునేందుకు నూరేళ్ళ జీవితం పంచుకోవాల్సిన వారే పట్టపగలే హత్యలు చేస్తున్న మాయదారి జీవితాలు నేడు వెలుగులోకి వస్తున్నాయి..ఇలాంటి సంఘటన ఖమ్మం జిల్లాలో చోటుచేసుకుంది. ఇటీవలే చింతకాని మండలానికి చెందిన ఓ మహిళ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను అతి కీరాతకంగా సూదితో హత్య చేస్తే.. ఇప్పుడు అత్త వివాహేతర సంబంధాన్ని మందలించినందుకు భార్య, అత్త కలిసి హత్య చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు ఖమ్మం ఏసీపీ ఆంజనేయులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

ఖమ్మం యుపిహెచ్ కాలనీలో నివాసముంటున్న ఎస్కే అన్వర్(33)అనే వ్యక్తి గత కాలంగా కనిపించడం లేదని అతని తల్లి ఎస్.కె రహమత్ ఈ ఏడాది జులై నెలలో ఖమ్మం ఆర్బన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. మేరకు మిస్సింగ్ కేసును నమోదు చేసిన ఖమ్మం ఆర్బన్ పోలీసులు సిఐ రామకృష్ణ ఆద్వర్యంలో అన్వర్ ఆచూకీ కోసం అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారని ఏసీపీ



అంజనేయులు తెలిపారు.

కేసు విచారణలో భాగంగా అనుమానితులైన భార్య సల్మా, అత్త సాధుఖాన్ మరియు బాలాజీ పై నిఘా పెట్టి వారి కదలికలను పసిగడుతుండగా భార్య సల్మా స్థిర నివాసమైన మహబూబాబాద్ లో ఉంటున్నారని తెలిసి అక్కడి పోలీసు వారి సహాయంతో వారిని పట్టుకోవడం కోసం తిరిగిన ఫలితం లేదు.తర్వాత ఐడి పార్టీ పోలీసుల ద్వారా నిఘాపెంచారు.. ఈ క్రమంలో పోలీసులు ఎలాగైనా పట్టుకుంటారని భయపడిన బందువులు సైతం వారికి ఆశ్రమం ఇవ్వ లేదని తెలిపారు.

గాలిస్తున్న పోలీసుల నుండి తప్పించుకునే పరిస్థితి లేదని గ్రహించి ఖమ్మం నగరంలో వారికి తెలిసిన పెద్దమనుషుల సహకారంతో శనివారం పోలీస్ స్టేషన్ కు వచ్చిన నిందుతులు అన్వర్ భార్య సల్మా, అత్త సాదుఖాన్, బావమరిది యాకూబ్ మరియు బాలాజీ, వీరన్న ను విచారించగా అన్వర్ ను మేమే హత్య చేశామని వాస్తవ విషయాలు వెల్లడించారని ఏసీపీ తెలిపారు.

అన్వర్ వివాహం అయిన దగ్గర్నుండి చికెన్ దుకాణంలో పనిచేస్తు ఉంటాడని మద్యనికి బానిస కావడంతో పాటు గంజాయి అలవాటు పడి భార్యను అనుమానిస్తాడని, భార్య వారిఇద్దరు ఆడపిల్లలను పట్టించుకోకుండా, అప్పుడప్పుడు ఇంట్లో నుండి రెండు మూడు నెలలు వెళ్లి తిరిగి తనంతట తానుగా ఇంటికి వచ్చేవాడని,భార్యను చిత్రహింసలకు గురి చేసి కొట్టేవాడని, ఎన్నిసార్లు చెప్పినా కూడా తన ప్రవర్తన మార్చురాలేదని. అన్వర్ తన భార్య సల్మాను ఇంట్లో గ్యాస్ లీక్ చేసి చంపాలని ప్రయత్నం కూడా చేశాడని నిందుతురాలు వెల్లడించారని తెలిపారు.

మృతుడు అన్వర్ మామ చనిపోగా అన్వార్ అత్త సాధకున్ ఖమ్మంలో తన కూతురు సల్మా, ఇద్దరు పిల్లలతో ఉంటూ సుతారి పనులకు వెళ్తున్న క్రమంలో చింతకాని మండలం, అనంతసాగర్ కు

చెందిన బాలాజీ పరిచయమై గత15సంవత్సరాల నుండి అన్వర్ అత్తతో బాలాజీ అక్రమ సంబంధం పెట్టుకొని ఇద్దరు కలిసి సుతారి పనులకు వెళు తుండేవారని తెలిపారు.

బాలాజీ తన అత్త వెంట వెళ్తున్నాడని అన్వర్ కు నచ్చకపోయేది. ఎన్నిసార్లు చెప్పినా కూడా బాలాజీ అలాగే వస్తున్నాడని బాలాజీ మీద కోపం పెంచుకున్నాడు గత సంవత్సరం యూపీహెచ్ కాలనీలో సెప్టెంబర్ 26 న తారీఖున బాలాజీ బండిని అన్వర్ తగలపెట్టాడు. బాలాజీని కత్తితో దాడి చేసిన కేసు ఖమ్మం టూ టౌన్ లో గత సంవత్సరం నమోదు అయిందని తెలిపారు.

అన్వర్ ఆకృత్యాలను భరించలేక భార్య సల్మా మరియు అత్త కలిసి చంపాలని నిర్ణయించుకున్నారు. గత సంవత్సరం సెప్టెంబర్ 30 వ తేదిన రాత్రి సమయంలో యు పి హెచ్ కాలనీలో అన్వర్ చేతుల్ని చున్నీతో కాళ్ళను తాడుతో కట్టి అన్వర్ బావమరిది అయిన యాకూబ్ ఆటోలో బాలాజీ, చిర్రా వెంకన్న అను ముగ్గురు ఆటోలో గోపాలపురం ఎస్ ఆర్ గార్డెన్ వెనుకాల సాగర్ కెనాల్ లో తీసుకువెళ్లి కాలువలలో పడేసి, చనిపోయి ఉంటాడని నిర్ధారించుకొని వెనుదిరిగారు. ఆరోజు నుండి ఐదుగురు అన్వర్ హత్య గురించి బయటకు రాకుండా జాగ్రత్తపడి బయట ప్రాంతాలలో ఉంటున్నామని నేరం ఒప్పుకున్నారు. వారి నుండి ఒక ఆటో స్వాదినం చేసుకున్నామని తెలిపారు. అన్వర్ భార్య సల్మా, అత్త సాదుఖాన్, బామ్మర్ది యాకూబ్, బాలాజీ, చిర్రా వెంకన్నను గత రాత్రి అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా వారిని మెజిస్ట్రేట్ రిమాండ్ కు తరలించారు. చుట్టుపక్కల ఉన్న పోలీస్ స్టేషన్లో గుర్తుతెలియని మృతదేహాల గురించి కాల్వ వెంట కొట్టుకు వచ్చిన శవాల గురించి ఆరా తీసిన ఫలితం కనిపించ లేదని తెలిపారు. అన్వర్ మృతదేహం ఆచూకి తెలుసు కుంటామని ఏసీపీ తెలిపారు.

## ఆందోళనను విరమించండి

(మొదటి పేజీ తరువాయి)

పయనించాలని పార్టీ అధినేత కేసిఆర్ కూడా సూచించారని ఉపేందర్ రెడ్డి తెలిపారు. ప్రస్తుత రాజకీయ నేపథ్యంలో సిపిఐ, టిఆర్ఎస్ మధ్య స్థానికంగా చిన్న చిన్న అభిప్రాయ భేదాలు ఏవి ఉన్ననూ త్వరలోనే పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకుం టామన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు తో పాటు సిపిఐ కార్యకర్తలపై నమోదైన కేసుల విషయంలో కూడా ప్రభుత్వం త్వరితగతిన తగు నిర్ణయం తీసుకుంటుందని ఉపేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. శాంతి భద్రతలు, భవిష్యత్తు రాజకీయ కర్తవ్యాలను దృష్టిలో ఉంచుకొని ఆందోళన విరమించాలని సిపిఐ నాయకులకు లిఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## గొర్రెల మార్కెట్ కోసం 25లక్షలు మంజూరు చేస్తా....

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో రుణాలు, సంక్షేమ పథకాల పై యాదవుల మండల సదస్సు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బారిమల్సూర్ అధ్యక్షతన జరిగింది.దీనిలో వీరుముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అన్ని రంగాల్లో రాణించేందుకు యాదవులు రాజకీయాలకు అతీతంగా ఐక్యమవుదాం అని మండల సదస్సులో తీర్మానం చేశారు. ఈసదస్సులో ప్రముఖ న్యాయవాది మేకల సుగుణారావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడు ముంతల గంగరాజు, పశుసంవర్ధక శాఖ అధికారులు డాక్టర్ సంజీవరెడ్డి, ఆర్ నీల్ కాంత్‌లు ప్రభుత్వ పథకాలపై వివరించారు.అనంతరం 54మందితో నూతన మండల కమిటీఏకగ్రీవంగాఎన్నుకున్నారు.

అధ్యక్షుడుగా ఎరబోయిన వీరభద్రం యాదవ్, కార్యదర్శిగా గడ్డం గంగయ్య యాదవ్, గౌరవ అధ్యక్షులుగా బారి శ్రీనివాస్ యాదవ్, కోశాధికారిగా శీలం లచ్చయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా లోడిగ లింగమల్లు, దాసరి వెంకన్న,చిమట నర్సయ్య, పోలెబోయిన మల్సూరు,గుంటి వీరబాబు సహాయ కార్యదర్శులుగా బయ్య కొమురయ్య, శీలం శంకర్, కంపసాటి శంకర్,నూకల మల్లయ్య,నక్కనబోయిన లింగయ్య, బారి రమేష్‌లతో పాటు మరో 48 మంది మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసదస్సు లో కూసుమంచి మాజి సర్పంచ్ బారి రభద్రం,నర్సింహులగూడెం, కొత్తూరు,తురకగూడెం సర్పంచులు జక్కుల వెంకటేశ్వర్లు,లోడిగ క్రిష్ణ వేణి వెంకటరమణ,కన్నేబోయిన కౌసల్య లింగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర నాయకులు మాదాల ఉపేందర్, జిల్లా నాయకులు కన్నెబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి భారత్ జోడో గ్రామ యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

గాంధీ పాదయాత్ర సాగిస్తున్నారని, కుల మతాలకు అతీతంగా అన్ని సంఘాలను కలుపుకుంటూ సాగుతున్న రాహుల్ గాంధీ పాదయాత్రకు సంఘీభావంగా భారత్ జోడో గ్రామ యాత్ర నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ యాత్ర ద్వారా రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర లక్ష్యాలను ప్రజలకు మరింత దగ్గరగా చెప్పబోతున్నామని అన్నారు. ఈ యాత్ర ఈ నెల 10వ తారీఖున రఘునాథ పాలెం మండలం జింకల తండా నుండి మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుందని అన్నారు. భారత్ జోడో గ్రామ యాత్ర 150 రోజులపాటు కొనసాగిస్తామని, ఈ యాత్రలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడుతున్న నాటకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరిస్తామని అన్నారు. పట్టణ, మండల ,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కుల, మత, పార్టీలకతీతంగా జరిగే ఈ పాదయాత్రలో అన్ని సంఘాల నాయకులు, రాజకీయ ప్రముఖులు, అభిమానులు, కార్యకర్తలు, అత్యధిక మంది పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నిరుపయోగంగా.. ప్రభుత్వ భవనాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉండేది.అయితే జిల్లా విభజన నేపధ్యంలో ఇక్కడ పనిచేసే అధికారులు సిబ్బంది వేర్వేరు ప్రాంతాలకు బదిలీ పై వెళ్లటంతో ఇది నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం ఇది పిచ్చి మొక్కలు,పొదలతో నిండి అధ్వానంగా దర్శనమిస్తున్నది. పాములకు నిలయంగా మారింది.ఇక మండల పరిషత్ కార్యాలయం వెనుక సుమారు 5లక్షల రూపాయల వ్యయంతో గృహ నిర్మాణ సంస్థ కార్యాలయ భవనాన్ని నిర్మించారు.ఈ శాఖ వేరే శాఖల్లో విలీనం కావడంతో దీన్ని కూడా వదిలేశారు.అయిదు లక్షల రూపాయలతో వ్యవసాయ శాఖ కార్యాలయ భవనాన్ని నిర్మించారు అయితే నిర్మించిన అనతి కాలంలోనే శిథిలావస్థకు చేరటం తో దాన్ని వదిలేసి మరో నూతన భవనాన్ని నిర్మించారు.ఇలా లక్షలాది రూపాయలను వెచ్చించి నిర్మించిన ఈ భవనాలను నిరుపయోగంగా మార్చటంతో నిధులన్నీ బూడిదలో పోసిన పన్నీరులా మారిపోయింది.జిల్లా ఉన్నతాధి కారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


VTV Vijayam TV

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు

ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.

విజయం టివి తెలుగు న్యూస్ చానల్

# ఎంపీటీసీ కుక్కా నాగమ్మకు పొంగులేటి పరామర్శ

- కల్లూరు మండలంలో మాజీ ఎంపీ పర్యటన

**కల్లూరు:** తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం కల్లూరు మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా అనారోగ్యంతో బాధపడుతున్న



చంద్రుపట్ల ఎంపీటీసీ కుక్కా నాగమ్మను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యం బారీ నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా లింగాలలో మట్టూరి జనార్థన్ ఇంట్లో జరిగిన ఉప్పలమ్మ వేడుకలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్నారు. మట్టూరి భద్రయ్య ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో పొంగులేటి వెంట పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఏనుగుల సత్యంబాబు, మద్దినేని లోకేష్, కాటేపల్లి కిరణ్ కుమార్, ఎనుముల రాము యాదవ్, మద్దెబోయిన నాగరాజు, ప్రహ్లాద్, బత్తుల రాము, నల్లగట్ల పుల్లయ్య, మోహన్ నాయక్, బీసీ సంఘం నాయకులు శ్రీనివాస్, పుల్లారావు తదితరులు ఉన్నారు.

- మధిరలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**– పలు శుభ, అశుభ కార్యక్రమాలకు హాజరు**

**మధిర:** తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం మధిర మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా వంగవీడు, అంబారుపేట, మధిర పట్టణాలను సందర్శించారు. వంగవీడులో శీలం సిద్ధారెడ్డి చెల్లెలు





అయిలూరి సావిత్రమ్మ చనిపోయినందున కుటుంబాన్ని పరామర్శించారు. బుడిద కన్నయ్య, బుడిద నారాయణలు చనిపోయినందున వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. అంబారుపేటలో చిలకా దుర్గ చనిపోయినందున కుటుంబాన్ని పరామర్శించారు. మధిరలో కోన జగదీష్ తండ్రి చనిపోయినందున కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా బొగ్గుల సాంబశివారెడ్డి కుమార్తె, కుమారుడు ఓణీల, పంచెకట్టు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య,



బొమ్మెర రామ్మూర్తి, డాక్టర్ కోటా రాంబాబు, అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, మొండితోక సుధాకర్, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, యన్నం కోటేశ్వరరావు, చెరుకూరి నాగార్జునరావు, కటికల సీతారామిరెడ్డి, దేవిశెట్టి రంగారావు, సిహెచ్. రామరాజు, సర్పంచ్ బొగ్గుల పద్మావతి, అయిలూరి జనార్ధన్ రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, బొగ్గుల వీరాస్వామిరెడ్డి, సర్పంచ్



రాధాకృష్ణరెడ్డి, ఎంపీటీసీ వెంపటి మరియమ్మ, అమరవాది కోటిరెడ్డి, అమరవాది సత్యనారాయణ రెడ్డి, ఎర్రగుంట రమేష్, కౌన్సిలర్ సయ్యద్ ఇక్బాల్, అకినపల్లి నాగేశ్వరరావు, తమ్మిశెట్టి బాలకృష్ణ, ములకలపల్లి వినయ్ కుమార్, కొత్తపల్లి నర్సింహారావు, పిక్కిలి పుల్లారావు తదితరులు ఉన్నారు.

**చిన్నారికి పొంగులేటి ఆశీర్వాదం**

ములకలపల్లి: తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు ఆదివారం ములకలపల్లి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా మాదారంలో జరిగిన ఊకంటి వెంకట్రావు మనుమరాలు మొదటి పుట్టిన రోజు వేడుకకు హాజరైయ్యారు. చిన్నారిని ఆశీర్వాదించారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. చిన్నారి తల్లిదండ్రులకు పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, తెరాస రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, బొమ్మెర రామ్మూర్తి, జారె ఆదినారాయణ, ఎండీ.రజాక్ తదితరులు ఉన్నారు.

## బీజేపీకి తగిన
# గుణపాఠం చెబుదాం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం కేసిఆర్ ఆదేశాల మేరకు మునుగోడు మండలంలోని కోరిత్కల్ గ్రామంలో మంత్రి ఆదివారం అభివృద్ధి, సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేశారు.

కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులతో సమావేశమై పార్టీ పరిస్థితి, భవిష్యత్ కార్యచరణపై చర్చించారు ఈ సందర్భంగా పలువురు ఇతర పార్టీల శ్రేణులు తెరాస పార్టీ లోకి చేరారు వారికి జెండా కప్పి మంత్రి ఆహ్వానించారు. దళిత ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు అనంతరం దళితులతో కలిసి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మధ్యాహ్న భోజనం చేశారు. మంత్రితో పాటు ఈ కార్యక్రమంలో నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఉన్నారు.

ముందుగా కోరిత్కల్ గ్రామ ప్రజలు తమకు హైదరాబాద్ కి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు వెంటనే స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి ఆర్టీసీ బస్సు సేవలను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గ్రామస్థులకు కల్పించారు. దీంతో మంత్రికి ఆ ప్రాంత ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు టీఆర్ఎస్ పార్టీపై నమ్మకంతో ఉన్నారని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. దశాబ్దాల ఫ్లోరోసిస్‌ను తరిమికొట్టిన ఘనత కేసీఆర్‌ది అని తన స్వార్థం కోసం ఎమ్మెల్యే పదవికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసి మునుగోడుకు ఉప ఎన్నికలు తెచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని మంత్రి ధ్వజమెత్తారు.

దళితబంధు అమలు చేస్తున్న సీఎం కేసీఆర్‌ను దళితుల పక్షపాతిగా పేర్కొన్నారు. బీజేపీకి దళితులపై చిత్తశుద్ధి ఉంటే దళితబంధును దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా లేకపోవడం విచారకరమన్నారు.

దళితుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ దళితుల ఆర్థికాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని సామాజిక వివక్షకు గురై, ఆర్థిక ఇబ్బందులతో అష్టకష్టాలు పడిన దళిత బిడ్డలకు సామాజిక ప్రేరణగా దళితబంధు పథకానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్న ధీశాలి సీఎం కేసీఆర్ అని మంత్రి అన్నారు.

మునుగోడు ఉపఎన్నిక ప్రజల అవసరం కోసం వచ్చింది కాదని.. రాజగోపాల్‌రెడ్డి స్వార్థంతో రూ.22 వేల కోట్ల కాంట్రాక్ట్ కోసమే వచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీజేపీకి అమ్ముడుపోయానని తానే స్వయంగా ఒప్పుకొన్న నేపథ్యంలో రాజగోపాల్‌రెడ్డికి ఎన్నికల్లో పోటీచేసే హక్కు లేదన్నారు. దిగజారుడు రాజకీయాలకు పాల్పడిన రాజగోపాల్‌రెడ్డి తానేదో త్యాగం చేసినట్టు పోజులు కొట్టడం సిగ్గుమాలిన తనానికి నిదర్శనమని చెప్పారు. ఒక పార్టీలో ఉంటూ మరో పార్టీకి సమాచారం అందిస్తూ కోవర్ట్ కోమటిరెడ్డిగా మారిన రాజగోపాల్‌రెడ్డికి మునుగోడు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

ఎక్కడైనా ఉప ఎన్నిక కొన్ని అనివార్య కారణాల వల్లనో, లేదా అక్కడి ఎమ్మెల్యే మృతి చెందితే, అతడికి రెండు పదవులు ఉండి ఒక దానికి రాజీనామా చేస్తే వస్తుందని, కానీ మునుగోడులో అందుకు భిన్నంగా ఒక వ్యక్తి తన స్వలాభం కోసం, రూ. 22 వేల కోట్ల కాంట్రాక్టు కోసం 2.22 లక్షల మంది ఓటర్ల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి తెలంగాణ అభివృద్ధికి ఆటంకిగా మారిన బీజేపీకి అమ్ముడు పోవడం వల్లనే వచ్చిందన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి మోకాలడ్డుతున్న బీజేపీకి కోవర్ట్‌గా మారిన రాజగోపాల్‌రెడ్డిని మునుగోడు ప్రజలు చిత్తుగా ఓడించాలన్నారు. అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని, ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని మంత్రి కోరారు.

సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. వీటిని చూసి బీజేపీ పాలిత 18 రాష్ట్రాల సీఎంలు మోదీపై ఒత్తిడి తెస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. బీజేపీ పెద్ద స్కామ్‌ల ప్రభుత్వమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. ఖమ్మం సోడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధవులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్ధంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించడి
8309315365

# ఆర్టీసీ పరిరక్షణ-కార్మికుల త్యాగాల దినం"

- అమరులైన ఆర్టీసీ కార్మికులను స్మరిస్తూ ఘననివాళులు
- ఖమ్మం బస్ డిపో వద్ద అమరులకు నివాళులు అర్పించిన జేపీసీ నాయకులు

**(ఖమ్మం-విజయం న్యూస్):** ఆర్టీసీ రక్షణ,కార్మిక హక్కుల పరిరక్షణ,వేతన ఒప్పందం తదితర న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం జరిగిన చారిత్రాత్మక 55 రోజుల ఆర్టీసీ కార్మికుల సమ్మె ప్రారంభమై మూడేళ్లు పూర్తయిన సందర్భంగా,కార్మిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ మొండి వైఖరి మూలంగా ఆత్మబలిదానం చేసుకొని అమరులైన ఆర్టీసి కార్మిక అమరవీరును స్మరిస్తూ ఖమ్మంలో ఆర్టీసీ కార్మికులు ఘనంగా నివాళులు అర్పించారు.

ఆదివారం ఉదయం ఖమ్మం బస్సు డిపోవద్ద ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) డిపో జేఏసీ చైర్మన్ గుడిబోయిన శ్రీనివాస్,కన్వీనర్ గుండు మాధవరావుల ఆధ్వర్యంలో ఏర్పాటైన "ఆర్టీసీ పరిరక్షణ-కార్మికుల త్యాగాల దినం" కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు పాల్గొని అమరవీరుల చిత్ర పటాలకు పూలు,పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, ఆర్టీసీని పరిరక్షించాలని,ఆర్టీసీ కార్మికోద్యమ అమరవీరులారా జోహార్ అని,కార్మిక సంఘాల కార్యకలాపాలను కొనసాగనివ్వాలని,ఆర్టీసి యాజమాన్యం సిసిఎస్ మరియు ప్రావిడెంట్ ఫండ్ బకాయిలను వెంటనే ఆ సంస్థలకు జమ చేయాలని, రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ లేవనెత్తిన డిమాండ్లను పరిష్కరించాలని, కార్మిక సమస్యల పరిష్కారం కోసం కార్మిక సంఘాలతో చర్చించాలని ఆర్టీసీ కార్మికులు నినదించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం రీజియన్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు బొలికొండ వెంకన్న ప్రసంగిస్తూ,ఆర్టీసీ రక్షణ కార్మిక




సమస్యల పరిష్కారం కోరుతూ ఆత్మబలిదానాలు చేసుకున్న కార్మికుల ఆశయాల సాధన కోసం మరింత ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ కార్మికులకు చెల్లించాల్సిన వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని,వేతన సవరణను వెంటనే చేయాలని,ఆర్టీసీలో కార్మిక సంఘాల కార్యకలాపాలను అనుమతించాలని, పెంచిన పనిభారాలను తగ్గించాలని ఆయన ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

అమరులైన ఆర్టీసీ కార్మికులకు మౌనం పాటించి ఘనంగా నివాళు లర్పించిన ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు బేతంపూడి బుచ్చిబాబు,పగిళ్ళపల్లి నరసింహారావు,అకౌంట్స్ వీరయ్య,ఏ. పురుషోత్తం రావు, ముక్తవరపు విద్యాసాగర్(హైదరాబాద్ సాగర్) హరినాథ్ బాబు, రంగా రామారావు, అయినాల రాంబాబు, చావా రమేష్ ,కీసర శ్రీనివాసరెడ్డి, రాజయ్య, ఎమ్మెస్ నారాయణ,జోగయ్య,డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## స్వలాభం కోసం పార్టీ మారె నాయకులరా....

# మీరా పార్టీలు మారటం గురించి మాట్లాడేది..?

- మండిపడిన కాంగ్రెస్ మధిర మండలం అధ్యక్షుడు సూరంశెట్టి

**మధిర, అక్టోబర్ 9(విజయం న్యూస్):** స్వలాభం కోసం పార్టీ మారె నాయకులరా. మీరా పార్టీలు మారటం గురించి మాట్లాడేదని మధిర మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ విమ్మర్శించారు. ఆదివారం మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వంగవీడు



గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయిన కార్యకర్తలతో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూ స్వలాభాల కోసం పార్టీలు మారే నాయకులారా మీరా స్వచ్ఛందంగా పార్టీ మారే వారి గురించి మాట్లాడేది వంగవీడు గ్రామంలో నుంచి వాళ్లు స్వచ్ఛందంగా వచ్చి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. మత్స్యకారులు సహకరసంఘము ఎన్నికల్లో అధికార పార్టీ తరపున పోటీ చేసిన దర్శి తిరుపతి రావు,దర్శి ఎంకులు,సిద్ధిపోగు సునీల్ కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయ్యారు..మత్స్య సహకార సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేయలేదు.. అలాంటప్పుడు దాని గురించి మీరు ఎలా మాట్లాడుతారు... భట్టిగారు గాని కాంగ్రెస్ నాయకులు గానీ దళిత బంధు గురించి మాట్లాడనే లేదు... వచ్చిన వాళ్లు కూడా భట్టి గారి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుంది అని అందుకే మేము పార్టీలో జాయిన్ అవుతున్నామని చెప్పారు..వర్గ పోరు వలన అధికార పార్టీ తమకు అన్యాయం చేసిందని మేము అందుకే స్వచ్ఛందంగా పార్టీ మారుతున్నాం తప్ప దళిత బంధు ప్రస్తావన రాలేదు..అన్నారు

మీ పార్టీ నుంచి ప్రజలు విసుగు వేసారి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని .. మతి భ్రమించి మాట్లాడుతున్న నాయకులరా నిజాలు తెలుసుకోని మాట్లాడండి అన్నారు.

ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, వంగవీడు గ్రామ కాంగ్రెస్ నాయకులు ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మండల సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శీను, సర్పంచ్ మదర్ సాహెబ్, మాజీ సర్పంచులు కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, కాంగ్రెస్ నాయకులు పుట్టా పుల్లారావు, ఆదిమూల శ్రీనివాసరావు, మైలవరం చక్రి మొదలగు వారు పాల్గొన్నారు.

# సి.పి.ఐ ఆందోళన వాయిదా

**కూసుమంచి:** ఖమ్మం రూరల్ సి.ఐ ని బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ సి.పి.ఐ సోమవారం తలపెట్టిన ఆందోళనను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు సి.పి.ఐ జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సి.పి.ఐ డిమాండ్స్ పై తగిన పరిష్కారం చూపుతామని సి.పి.ఐ రాష్ట్ర నాయకత్వంతో టి.ఆర్.ఎస్. రాష్ట్ర నాయకత్వం చర్చించి, హామీ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్ర నాయకత్వం, రాష్ట్ర



రవాణాశాఖమంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి సి.పి.ఐ జిల్లా నాయకత్వానికి ఇచ్చిన హామీ, పోలీసు ఉన్నతాధికారుల విజ్ఞప్తి మేరకు ఆందోళనను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు మల్లేష్ తెలిపారు. సి.పి.ఐ నాయకులు, కార్యకర్తలపై నమోదు చేసిన కేసుల విషయంలోను పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.



## భారత్ జోడో యాత్ర పోస్టర్స్ విడుదల చేసిన మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు

**(నేలకొండపల్లి-విజయం న్యూస్):** రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర తెలంగాణ విజయవంతం చేయాలని టీపీసీసీ మెంబర్ రాయల నాగేశ్వరరావు వేయించిన భారత్ జోడో యాత్ర పోస్టర్స్ విడుదల చేసిన నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చిన నాయక్,ఎస్సీ సెల్ పాలేరు నియోజకవర్గ మాజీ కన్వీనర్ సూరేపల్లి రవి, సదాశివపురం వైస్ సర్పంచ్ మేళ్లచెర్వు నాగేశ్వరరావు మండల యూత్ నాయకులు యాతాకుల శ్రీనాథ్,వంగూరి బాలాజీ,మెదరమెట్ల సతీష్,గట్టికొండ విజయ్,తిరుపతి రావు నాగరాజు సురేందర్ దేవపొంగు నాగరాజు నరేందర్ గోపీ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి పొంగులేటి ఆశీర్వాదం

**ములకలపల్లి:** తెరాన రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు ఆదివారం ములకలపల్లి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా



మాచారంలో జరిగిన ఊకంటి వెంకట్రావు మనుమరాలు మొదటి పుట్టిన రోజు వేడుకకు హాజరైయ్యారు. చిన్నారిని ఆశీర్వాదించారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. చిన్నారి తల్లిదండ్రులకు పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, తెరాస రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, బిళ్ల మురళి, బొమ్మెర రామ్మూర్తి, జారె ఆదినారాయణ, ఎండీ రజాక్, బత్తుల అంజి, ఎంపీపీ సున్నం లలిత, వెంకట్, దారావత్ రాంబాబు తదితరులు ఉన్నారు.

## అన్నం ట్రస్ట్‌లో చేగొమ్మ హైస్కూల్ అధ్యాపకుల అన్నదానం

**కూసుమంచి, అక్టోబర్ 9 (విజయం న్యూస్):** కూసుమంచి మండలంలోని జడ్పీహెచ్ఎస్ చేగొమ్మ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది అందరూ కలిసి అన్నం ఫౌండేషన్‌లో ఉన్నటువంటి 251 మంది అనాధలకు ఆదివారం సాయంత్రం భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అన్నం శ్రీనివాసరావు తో పాటుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూసుమంచి ఎంఈవో బీవీ రామాచారి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, రవి కిరణ్, శ్రీనివాస్, కవిత, ఉపాధ్యాయేతర సిబ్బంది అనిల్, పాష, సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకట



రామాచారి మాట్లాడుతూ అన్నం ట్రస్టులో భోజన వసతి కల్పించడం చాలా ఆనందంగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు అన్నం శ్రీనివాసరావు గారు చాలా మానవత్వ దృక్పథంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని వారి సేవకు మేమంతా ఫిదా వారి సేవలో మేము పాలుపంచుకోవాలని చిన్న మా వంతు సహాయాన్ని అందించామని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అన్నదానం చేయడం సంతోషకరమని వారి టీం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు.



### బూర్గంపహాడ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో

## 52వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు'

**బూర్గంపహాడ్, అక్టోబర్ 09(విజయం న్యూస్):** బూర్గంపాడు మండలంలోని గోదావరి వరద బాధిత గ్రామాలను పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి "2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ & ఆర్ పరిహారం" అందించాలని లేదా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని సాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు నేటికీ 52వ రోజుకు చేరుకున్నాయి.ఆటో యూనియన్ అధ్యక్షుడు చెన్న శ్రీను ఆధ్వర్యంలో దీక్షలోకూర్చున్నవారు అధ్యక్షుడు శ్రీను, ఉపాధ్యక్షుడు ఎస్కే అన్వర్ , ఎస్కే షరీఫ్,దేవరపల్లి దుర్గాప్రసాద్,మల్లేల సందీప్, బాసిబోయిన సంతోష్ కుమార్, పుట్టి వేంకటేశ్వరావు, బాసిబోయిన అనిల్, దేశబోయిన పాపారావు,డేగల కిషోర్,కేసుపాక దుర్గాప్రసాదు, రాయల వేంకటేశ్వర్లు, పోలుకొండ ప్రబాకర్,ఎస్కే గౌస్యాబేగం,ముత్తమ్మ , హెూటల్ భద్రం తదితరులు పాల్గొన్నారు.

## 5 లక్షల 90 వేల రూపాయలు ఆర్థిక సహాయం

### "కందాల ఫౌండేషన్ చైర్మన్ విజయమ్మ"

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 9 (విజయం న్యూస్):** తిరుమలయపాలెం మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన 59 కుటుంబాలను ఆదివారం కందాల విజయమ్మ, బాధిత కుటుంబాలను పరామర్శించి వారి



చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు గ్రామం, బచ్చోడు తండా, సుబ్లేడు, మేడిద పల్లి, కుక్కల తండా, బీరోలు, ఏనుకుంట తండా, కాకరవాయి, సోలిపురం, అలావత్ తండా, పీక్య తండా, పైనంపల్లి, రఘునాథపాలెం, రాజారం, జూపెడ, గ్రామాలలో పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ, 5 లక్షల 90 వేల రూపాయలను మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు కార్యక్రమంలో కందాల బంధువులు ఎంపీటీసీలు గ్రామ సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

## ఆరిఫా రోషనీ వృద్ధ ఆశ్రమంలో పండ్లు పంపి

**అశ్వాపురం అక్టోబర్ 9 (విజయం న్యూస్):** ఆదివారం రోజు జగ్గరం సమీపంలో వున్నా ఆరిఫా రోషనీ వృద్ధ ఆశ్రమంలో వృద్దులకు మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్బంగా జమ మస్జీద్ కమిటీ అశ్వాపురం వారు బ్రేడ్ పండ్లు ఇవ్వటం జరిగింది, ప్రవక్త గారు జాతి ఉద్దేశించి, సమస్త మానవాళి సోదర భావంతో మెలగాలని, ప్రపంచలో శాంతిని నెలకొలపాలని, అనాధలను, వృద్ధులను, మరియు వితంతువులను ఎల్లపుడు సహాయ సహకారాలు అందిచలని, వారి మీద జాలి దయ కరుణ ఉండాలని, ప్రతి ఒక్కరికి సహనం ఉండాలని మానవులందరు ఐక్యత సమరస్యంతో సోదరాభవం కలిగి ఉండాలని, సర్వమానవా సమానత్వం,



శాంతి స్థాపనే లక్ష్యంగా ప్రవక్త చెప్పిన భోదనాలతో స్ఫూర్తి పొందాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో, జమ మస్జీద్ కమిటీ గౌరవ అధ్యక్షులు షేక్ ఖాజా గారు, అధ్యక్షులు షేక్ ఖలీల్ గారు, ఉపాధ్యక్షులు షేక్ ఖదీర్ గారు, కోశాధికారి సయ్యద్ యకూబ్ అలీ, ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్వర్, కమిటీ మెంబెర్ షేక్ అబ్దుల్ భారీ, వృద్ధ ఆశ్రమం యజమాని షేక్ మహేరాజ్ గారు పాల్గొన్నారు....

## క్రీడలు మానసిక ,శారీరక ధ్రుడత్వానికి మంచిది: ఎమ్.ఎల్.ఎ మెచ్చా

- **వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం**
- **ఎమ్.ఎల్.ఎ మెచ్చా కి ఘన స్వాగతం పలికిన స్థానిక యువత**



**దమ్మపేట/ అశ్వారావుపేట అక్టోబరు 9( విజయం న్యూస్):** క్రీడలు మానసిక,శారీరక ధ్రుడత్వానికి సోపానం అన్నారు ఎమ్.ఎల్.ఎ మెచ్చా నాగేశ్వరరావు. దమ్మపేటమండలం లచ్చాపురంగ్రామం,లో అంబేద్కర్ యూత్ అధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో అతిధిగా పాల్గని ప్రసంగించారు.,యువత క్రీడలలో ఎక్కువుగా పాల్గొనాలని కోరారు.విజయం సాధించిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఓడిపోయిన వారు ఎలాంటి దిగులు చెందవద్దని మళ్ళీ తిరిగి గెలవడం కోసం ప్రయత్నం చేయాలని ఆటల్లోగెలుపు ఓటములు



సహజం అని పేర్కొన్నారు. అనంతరం పోటీలలో మొదటి బహుమతినీవంశీ టీం కు,రెండు బహుమతి సాధించిన తీరువీధుల వాసు టీం,మూడోవ బహుమతి సాధించిన గద్దల శ్రీను టీం, నాలగోవ బహుమతి సాధించిన గద్దలు సాయి తేజా లకు అలాగే ఉత్తమ ప్రతిభను కనపరిచిన వారికి బహుమతులు మరియు ట్రోఫీలను స్థానిక నాయకులతో కలిసి అందజేసారు.క్రీడలకు తన ప్రోద్బలం ఉంటుందని హామి నిచ్చారు.ముందుగా స్థానిక యువత ఎమ్.ఎల్.ఎ కు ఘన స్వాగతం పలికారు.కార్యక్రమానికి ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కార్యక్రమం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు ,మండల పార్టీ అధ్యక్షులు దోడ్డాకుల రాజేశ్వరరావు ,ఎంపీపీ సోయం ప్రసాద్ ,వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు ,జారే ఆదినారాయణ ,ఎంపిటిసి నాయుడు శ్రీను , అంకత ఉమా మహేశ్వరరావు ,జలగం వాసు ,కోటేశ్వరరావు ,సర్పంచ్ తోట రాజు , దమ్మపేట ఉప సర్పంచ్ దారా యుగంధర్ ,డాక్టర్ రమేష్ , రాయల పుల్లారావు ,రావూరి వీరయ్య ,తోట కన్నారావు ,వినోద్ ,దన్ రాజ్ ,రాయల మంగయ్య ,అబ్దుల్ జిన్నా , పండూరి విర బాబు ,ప్రసాద్ ,ప్రకాష్,జెట్టి ,సర్దార్, పాల్గొన్నారు.

## రాష్ట్ర పామాయిల్ రైతు సంఘం అధ్యక్షుడిగా "ఆలపాటి రామచంద్ర ప్రసాద్"

**అశ్వారావుపేట అక్టోబర్ 9( విజయం న్యూస్):** అశ్వారావుపేట మండల కేంద్ర లోని స్థానిక గిరిజన భవనంలో పామాయిల్ ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఎన్నిక ఆదివారం నాడు జరిగింది.. ఈ ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతులు పాల్గొన్నారు. వీరిలో ముందుగా నిర్ణయించుకున్న ప్రకారం ప్రతి మండలానికి ఇద్దరు లేక



ముగ్గురు డైరెక్టర్లను ఎన్నుకొన్నారు.తర్వాత వారిలో నుండి రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగాఒకరిని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన ఎంపికలలొ పామాయిల్ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడిగా దమ్మపేట మండలానికి చెందిన ఆలపాటి ప్రసాద్, ను ప్రధాన కార్యదర్శిగా అశ్వరావుపేటకు చెందిన కోటగిరి సీతారామస్వామి , కోశాధికారిగా బండి గురువారెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎడ్ల స్వామి రెడ్డి, సహాయ కార్యదర్శిగా మారుపల్లి అంజయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి స్వామినేని హరిప్రసాద్, ని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం కి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతులతో పాటు రాజకీయ ప్రముఖులు జూపల్లి రమేష్,చిట్టూరి ఫణీంద్ర, ఉపాద్యాయుల ప్రకాష్, మహిపాల్, చంటి, జుజ్జూరపు రాంబాబు, యన్. సత్యం, కేదార్నాథ్, తదితరులు పాల్గొన్నారు

### రసాభసంగా మారిన పామాయిల్ రైతు సంఘం ఎన్నికలు

ఈ ఎన్నికల ముందుగా స్థానిక సత్య సాయి బాబా కళ్యాణ మండపంలో జరిగినటువంటి పామాయిల్ రైతుల సమావేశంలో డైరెక్టర్లును ఎన్నుకోవడం జరిగింది. డైరెక్టర్లుగా కాసాని ప్రసాదు కోటగిరి సీతారామస్వామిని ఎన్నుకున్న తర్వాత అందరూ వెళ్ళిపోయాక శీమకుర్తి వెంకటేశ్వరావు ని మూడో డైరెక్టర్గా ఎన్నుకున్నారు. మాకు తెలియకుండా శీమకుర్తి వెంకటేశ్వరావుని,ఎలా ఎందుకు ఎన్నుకున్నారని,,ఆయనపై ఇప్పటికే కొన్ని అభియోగాలు ఉన్నాయని అశ్వరావుపేట ఉప సర్పంచ్ కేదార్నాథ్, వైస్ ఎంపిపి ఫణీంద్ర గొడవ చేసారు.రైతు సమన్వయ కమిటి కన్వీనర్ జూపల్లి రమేష్, మహిపాల్ ,మరి కొందరు వారిని పక్కకు తీసుకెళ్లి శాంతింపజేశారు.

## మనిషికి పట్టుదల కృషే మహెూన్నతమైన స్థానం కల్పిస్తుంది

- **ఎమ్.ఎల్.ఎ మెచ్చా నాగేశ్వరరావు**
- **వాల్మీకి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా..**

**అశ్వారావుపేట అక్టోబరు 9( విజయం న్యూస్):** మనిషి అనే వాడికి పట్టుదల కృషీ ఉంటే ఆ మనిషి మహెూన్నతమైన స్థానం లోకి వెళ్తాడని అన్నారు,ఎమ్.ఎల్.ఎ మెచ్చా నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట గ్రామంలోని వాల్మీకి జయంతి



ఉత్సవాల్లో భాగంగా ఈ రోజున అశ్వరా పేటలో వాల్మీకి దేవాలయం జరిగిన ఉత్సవాలకు ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు.వాల్మీకి జీవితమే ఒక ఆదర్శం అని, సామాన్యమైన ఒక వేటగాడు వాల్మీకి గా పరివర్తనం చెందటం జరిగిందని మనందరం కూడా వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. రామ అనే ఒక పదం పలకడం రాని అతి సామాన్యమైన వ్యక్తి మరమరా అనుకుంటూ రాములవారి యొక్క జీవిత కావ్యాన్ని అంటే ఆదికావ్యాన్ని రచించడాన్ని గమనించాలన్నారు.ఈ ఆది కావ్యం రచన జరిగి వేల సంవత్సరాలు అయిందన్నారు. అయన రచించిన రామాయణం ఒ తండ్రిగా ఒక బిడ్డగా ఒక రాజుగా ఒక అన్నగా ఒక భర్తగా ఒక సేవకుడిగా ఎలా ఉండాలనేది సమాజానికి తెలియజేయడం జరిగిందన్నారు.ఈ రోజున వాల్మీకి జయంతి సంధర్భంగా అయన ఉత్సవాలు ఇంత ఘనంగ చేయటం నాకు చాలా సంతోషంగా ఉందనీ, ఈ కాలంలో కుటుంబ వ్యవస్థ నాశనం అయిపోతున్న సందర్భంలో ఆ యొక్క రామాయణం ఒకసారి చదివితే ఈ కుటుంబ వ్యవస్థను ఎలా గాడిలో పెట్టుకోవాలో ఎలా ఉద్ధరించాలో తెలియజేసే ఆదికావ్యం రచించిన వాల్మీకి నీ సదా మనం స్మరించుకుంటూ ఉండాలని ఆయన బాటలోని అందరం నడవాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జల్లిపల్లి శ్రీరామ మూర్తి ఆలపాటి రాము,ఎంపీటీసీ వేముల భారతి, అశ్వరావుపేట టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ సంపూర్ణ,చిప్పనపల్లి బజార్ ఎఎస్సై సాయి కిషోర్ రెడ్డి, ముబారక్ బాబా,నల్లబోతుల నాగు,శ్రీను,రమణ,నాగరాజు, ఆలయ కమిటి సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



శిరిడి సాయి నాథ దేవాలయంలో

# సాయి దుని శంకుస్థాపన

**అశ్వాపురం అక్టోబర్ 9 (విజయం న్యూస్):** అశ్వాపురం మండల కేంద్రంలోని కాల్వ బజార్ నందు నూతనంగా నిర్మాణం అవుతున్న శ్రీ శిరిడి సాయి నాథ దేవాలయం నందు ఆదివారం ఉదయం సాయి దుని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్య చందులాల్, టిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, నంబూరు వెంకటేశ్వర్లు, విశ్వబ్రాహ్మణ సంఘం రవి ,అరుణాచారి, సత్య ప్రకాష్, అరుణ దంపతులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో కాన్సిరాం వర్ధంతి వేడుకలు

**అశ్వాపురం, అక్టోబర్ 9, (విజయం న్యూస్):** మండల కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో ఆదివారం మాన్యశ్రీ కాన్సిరాం వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ



సందర్భంగా బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు భాగవతపు సతీష్ మాట్లాడుతూ కులాన్ని నిర్మూలిద్దాం బహుజన సమాజాన్ని నిర్మిద్దాం అనే నినాదంతో దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపట్టిన బహుజనుల గొంతుక పోరాట యోధుడు మాన్యశ్రీ కాన్సిరాం అని అన్నారు. అనంతరం కాన్సిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి మండల అధ్యక్షుడు మాచినేని రంగబాబు నాయుడు, బహుజన అడ్వకేట్ గద్దల సాంబ, నాయకులు నాగేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


## నూతన డైమండ్ జిమ్‌ని ప్రారంభించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**వైరా అక్టోబర్ 09 ( విజయం న్యూస్):** వైరాలో స్థానిక బాట్లింగ్ ఎదురుగా నూతన డైమండ్ జిమ్ ప్రారంభించిన ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డి జిమ్ వ్యవస్థాపకులు వజ్రాల నవీన్ కుమార్ రెడ్డిని అభినందించారు యువకులు దేహదారుఢ్యం పొందాలని ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకని జైపాల్ జడ్పిటిసి నంబూరు కనకదుర్గ గుమ రోశయ్య మిట్టపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు





# ఘనంగా నామ వరలక్ష్మీ ద్వితీయ వర్ధంతి

- మాతృమూర్తికి ఎంపీ నామ , సోదరులు, కుటుంబ సభ్యులు ఘన నివాళి
- స్మృతివనం వద్ద అన్నదానం

**ఖమ్మం, అక్టోబర్ 9:** టీఆర్ఎస్( బీఆర్ఎస్): లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు మాతృమూర్తి నామ వరలక్ష్మీ గారి ద్వితీయ వర్ధంతిని ఆదివారం ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం నెహ్రూనగర్ లోని స్వగృహంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, వారి సోదరులు నామ సీతయ్య, నామ రామారావు, నామ కృష్ణయ్య,వారి సోదరీమణులు, ఎంపీ సతీమణి చిన్నమ్మ, కుమారుడు భవ్య తేజ, తదితర కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, నెల్లూరి భద్రయ్య, కనకమేడల సత్యనారాయణ, చిత్తారు సింహాద్రి యాదవ్, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్ , చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, తదితరులు వరలక్ష్మీ చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గొల్లగూడెంలోని వరలక్ష్మీ స్మృతివనంలో కీర్తి శేషులు నామ ముత్తయ్య, వరలక్ష్మీ విగ్రహాలకు ఎంపీ నామ, వారి



సోదరులు, కుటుంబ సభ్యులు తదితరులు పూలమాల వేసి, శ్రద్ధాంజలి. ఘటించారు.అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నామ కుటుంబ సభ్యులతో పాటు టీఆర్ఎస్ జిల్లా నాయకులు నెల్లూరి భద్రయ్య , డాక్టర్ కూసుంపుడి నరసింహారావు, దిశా కమిటీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ, అనురాధ, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సారపాకలో ఘనంగా కాన్షీరామ్ వర్ధంతి కార్యక్రమం

**బూర్గంపహాడ్, అక్టోబర్ 09(విజయం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఐటీసీ కంపెనీ సమీపంలోని గాంధీనగర్ బియస్పి కార్యాలయం లో బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాకులు మాన్యశ్రీ కాన్షీరామ్ గారి 16 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు బూర్గుల కరుణాకర్ స్వేరో ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కార్యదర్శి కే వీ రమణ సర్ బహుజన సమాజానికి కాన్షీరామ్ చేసిన సేవలను కొనియాడారు. "ఓట్లు మావి...సీట్లు మీవా .?ఇకపై చెల్లదు ఇక పై చెల్లదు – ఓట్లు మావి సీట్లు కూడా మావే. అనే నినాదం తో అశేశ జనావళిని ఏకం చేసి బహుజన రాజ్యాన్ని సాదించిన గొప్ప దార్శనికుడు మాన్యవార్ రాంజీ. ఆయన చూపిన రాజకీయ మార్గాన్ని అనుసరించి బహుజన్ సమాజ్ పార్టీని ఆదర్శంగా తీసుకొని భారతదేశంలో ఆర్.ఎల్.డి, ఎల్ జే పి, ఎన్.సి.పి, జే డి యు,సమాజ్ వాది పార్టీ తదితర ఎన్నో రాజకీయపార్టీలు పురుడు పోసుకుని రాజ్యాధికారాన్ని దక్కించుకున్నాయని ఈ సందర్భంగా ప్రస్తావించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని అమలులో చూపిన బహుజన వర్గాల ఆదర్శ నాయకుడు మాన్యవర్ కాన్షిరంజీ



అన్నారు. మాన్యవర్ కాన్షిరాంజీ చూపిన మార్గంలో బహుజన వర్గాలు ఆత్మగౌరవంతో ఏకమై రాజ్యాధికారం దిశగా పయనించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో మహిళా నాయకురాలు మండల మహిళా కన్వీనర్ సరోజ, మహిళా నాయకులు సుశీల, శిరీష ,భువనేశ్వరి,అనసూర్య, మని,డాన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com

విజయం

అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.

ఖాళీల వివరాలు

కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:

కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.

## నెలల తరబడి జీతాలు లేకపోతే బ్రతికేదెలా..?

- మణుగూరు ప్రభుత్వ ఏరియా హాస్పటల్ లో పనిచేసే కాంట్రాక్టు వర్కర్ల వేతనాలు వెంటనే చెల్లించాలి.
- ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి

**మణుగూరు రూరల్ అక్టోబర్ 9 (విజయం న్యూస్):** మణుగూరు ప్రభుత్వ ఏరియా హాస్పటల్‌లో పనిచేసే కాంట్రాక్ట్ వర్కర్ల వేతనాలు వెంటనే చెల్లించాలని ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆదివారం మణుగూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ గిరి ప్రసాద్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ హాస్పటల్ లో పనిచేసే కాంట్రాక్ట్ వర్కర్లకు గత ఎనిమిది నెలల నుండి వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. వేతనాలు చెల్లించక పోవడం వలన వారి కుటుంబ పోషణ భారమై కుటుంబ పోషణకు మరియు రవాణా చార్జీలకు అప్పులు తెచ్చుకొని అప్పులపాలు అవుతూ ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భార్యాభర్తలు ఇద్దరూ హాస్పటల్ లో పనిచేసే వారి పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. ఎనిమిది నెలల నుండి వేతనాలు చెల్లించకపోతే వారు ఎలా బ్రతుకుతారు అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వీరి పై దృష్టి పెట్టి ఎనిమిది నెలల వేతనాలు వెంటనే చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు స్పందించి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోకపోతే వర్కర్ల తోటి ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా నాయకులు ఎండీ. గౌస్, తిరుపతి, కాంట్రాక్టు వర్కర్లు పాల్గొన్నారు.

## దేవయ్య కుటుంబానికి బియ్యం, ఆర్థిక సహాయం "పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు"

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 9 (విజయం న్యూస్):** తిరుమలయపాలెం మండలం ఆదివారం కాకరావాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరుడు దామర్ల దేవయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి చిత్ర పటానికి పూలు వేసి



నీవాలు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయెల్ మరణించిన వారి(కుటుంబానికి బియ్యం సహాయం అందించి ఎల్లప్పుడూ కాంగ్రెస్ అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో తిరుమలయపాలెం మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, మండల కాంగ్రెస్ నాయకులు జూలకంటి సాగర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాజా సత్యనారాయణ, కాకరవాయి గ్రామ కాంగ్రెస్ నాయకులు సుధాకర్, వెంకన్న, రవి, బండారు శ్రీను, రమేష్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు బత్తుల రమేష్, నాగుల్ మీరా, క్రిష్ణ, మహేష్, శ్రీను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**వైరా అక్టోబర్ 09 (విజయం న్యూస్):** వైరాలో ఆదివారం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో భాగంగా ఇటీవల రోడ్ ప్రమాదంలో గాయపడిన మిట్టపల్లి నాగేశ్వర్రావు ఇంటికి వెళ్లి పరామర్శించి నాగేశ్వరరావు ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మెన్ బొర్రా రాజశేఖర్ మున్సిపల్ చైర్మెన్ జైపాల్ రైతుబంధు కన్వీనర్ మిట్టపల్లి నాగి మరియు గుమ్మా రోశయ్యగారు నంబూరి కనకదుర్గ తదితరులు ఉన్నారు.



## కాన్షిరాం వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న రుద్ర నాగరాజు

**మణుగూరు రూరల్ అక్టోబర్ 9 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం, మణుగూరు మండల కేంద్రంలో మరియు రాయినిపేట గ్రామములో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక



అధ్యక్షులు కాన్షిరాం 16వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన బహుజన సమాజ్ పార్టీ పినపాక నియోజకవర్గం అసెంబ్లీ అధ్యక్షుడు ఇర్ప రవికుమార్ దొర మాట్లాడుతు ఈ దేశం లో ఆధిపత్య వర్గాలకు వ్యతిరేకంగా బహుజన సమాజ్ పార్టీ స్థాపించి అనతి కాలంలోనేభారత దేశంలో మూడవ జాతీయ పార్టీగా అవతరింపజేసిన మహానీయులు కాన్షిరాం . అదే విధంగా బహుజన సమాజ్ పార్టీని ఉత్తరప్రదేశ్ రాష్ట్రము లో కుమారి మాయావతిని 4 సార్లు ముఖ్య మంత్రిని చేసిన ఘనత కాన్షిరాం ది. తెలంగాణ రాష్ట్రము లో ప్రవీణ్ కుమార్ తన ఐపీఎస్ ఉద్యోగం వదిలి కాన్షిరాం ఆశయ సాధన కోసం రాజ్యాధికార యాత్ర చేపట్టడం జరుగుతుంది . వచ్చే సాధారణ ఎన్నికల గెలిపే లక్ష్యం గా పనిచేయడం జరుగుతుంది. కాబట్టి ఈ రాష్ట్రములో బహుజన సబ్బండ వర్గాలు బీసీ, ఎస్సీ, ఎస్టీలు మత మైనారిటీలు బహుజన సమాజ్ పార్టీని అధికారంలోకి తెచ్చుకోవడమే కాన్షిరాంకు మనం ఇచ్చేటువంటి ఘనమైన నివాళి అని కొనియాడారు. ఈ సమావేశంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు రుద్ర నాగరాజు, కార్యక్రమంలో పాక వెంకటేశ్వర్లు, పూనెం నరేష్, మణుగూరు మండల అధ్యక్షురాలు మౌనిక ,పెరుమల్ల మోహన్ మరియు నియోజక వర్గ యువజన నాయకులు ఇర్పా పవన్ కళ్యాణ్ ,పర్షిక రాము, కుంజ దేవరాజ్, మడకం జగన్, సోడే రవి, సరిత , అనుష్క, సునీత, సంధ్య, కార్యకర్తలు ప్రినేందర్, రామకృష్ణ, కాన్సిరాం అభిమానులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మిర్చి పంట రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 9 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం ఆదివారం హస్నాబాద్ గ్రామంలో మిర్చి తోటలను పరిశీలన



చేసిన న్యూ డెమోక్రసీ నాయకులు ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అతివృష్టి అనావృష్టి వలన ఆరు గాలం కష్టపడే రైతాంగం మొత్తం నష్టపోతున్నారని ఈరోజు న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో రైతు అన్నం నగేష్ మిర్చి తోటను పరిశీలన చేశారు. రైతే రాజు అంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల చిన్నచూపు చూస్తూ రైతాంగం వేసిన పంటలకు నష్టం జరుగుతున్న కూడా నిమ్మకు నీరెత్తినట్టుగా ఈ ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని తక్షణమే మిర్చి రైతులను ఆదుకోవాలని అన్నారు. మిర్చి పంటలకు బొల్లి,గుబ్బ రోగాలు వచ్చి పంటకు నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆ రోగాలను నివారించే పద్ధతులలో వ్యవసాయ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు
లక్షల కొద్ది అప్పులు చేసి పెట్టుబడి పెట్టి పండిస్తున్న పంటలకు సరైన దిగుబడి రాక రైతులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని రానున్న రోజులలో నల్లి పురుగు వచ్చే ప్రమాదం ఉందని దాన్ని ముందే




నివారించాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, హస్నాబాద్ గ్రామ కార్యదర్శి మాగి రామ్మూర్తి, పార్టీ మండల నాయకులు మాగి లక్ష్మణ్, ఉప్పలయ్య, రాకేష్, వీరస్వామి, నగేష్, మల్లేష్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి : ఎమ్.ఎల్.ఎ మెచ్చా

- ఎమ్.ఎల్.ఎకి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు సంఘం సభ్యులు

**దమ్మపేట/అశ్వరావుపేట అక్టోబర్ 9( విజయం న్యూస్):** వాల్మీకి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు ఎమ్.ఎల్.ఎ మెచ్చా నాగేశ్వర రావు దమ్మపేట మండల కేంద్రం లో గల బంజారా కాలనీలో వాల్మీకి



సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహర్షి శ్రీశ్రీశ్రీ వాల్మీకి జయంతి మహోత్సవ వేడుకల్లో స్థానిక నాయకులతో కలిసి పాల్గొని ప్రసంగించారు. పట్టుదలతో ఎంతటి కార్యాన్ని సాధించవచ్చునని నిరూపించినదే వాల్మీకి జీవితం అని,నేటి యువత ఈ మార్గంలో నడవాలని కోరారు. ఉత్సవాలు నిర్వహిస్తున్న వారికి అభినందనలు తెలియ చేసారు. ముందుగా జెండానీ ఆవిష్కరించారు.ఎమ్.ఎల్.ఎ.ని ఘనంగా ఆహ్వానించి, సత్కరించారు కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో



దమ్మపేట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు ,మండల టి.ఆర్.ఎస్వ పార్టీ అధ్యక్షులు దొడ్డకుల రాజేశ్వరరావు ,ఎంపీపీ సోయం ప్రసాద్ గారు,వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు ,ఉప సర్పంచ్ దారా యుగంధర్ ,టౌన్ పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ చిన్నంశెట్టి యుగంధర్ ,పగడాల రాంబాబు,గంగరాజు ,అబ్దుల్ జిన్నా బెక్కం వెంకటేశ్వరరావు ,యేసు బాబు,చిట్టి బాబు ,విర బాబు ,కావులురి నాగయ్య ఉయ్యాల లక్ష్మణ్ రావు , వినోద్ ,బండ్ల లక్ష్మాయ్యా ,చక్రాల మల్లేశ్వరరావు ,తదితరులు పాల్గొన్నారు.